1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | జనవరి 18, 2024 | www.navatelangana.com

ఎల్ఓసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ-చిట్యాలటౌన్
చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మంత్రి సుమలత కు మెదడు ఆపరేషన్ కు అయ్యే వైద్యం ఖర్చుల నిమిత్తము అడిగిన వెంటనే ఎల్ఓసి మూడు లక్షల రూపాయలు చెక్కును అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, ఉప సర్పంచ్ నూతి సత్య శ్రీ వెంకటేశం, జడల చిన్న మల్లయ్య ,సాగర్ల నాగరాజు, ఏర్పుల వెంకన్న, తెల్సూరి సైదులు ,ఎరుపుల కృష్ణ, ఆవుల శీను తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరకొండ
మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని 149 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఆరుగ్యారెంటీల అమలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం పట్ల మహిళలలో సంతోషం వ్యక్తమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీరాములు ,ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, సర్పంచుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్, వివిధ మండలాల తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులతోపాటే.. తులం బంగారం

- నల్లగొండను దేశంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా
- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నవతెలంగాణ-నల్లగొండటౌన్
కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం అందజేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం నల్లగొండ ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం అందజేసే కార్యక్రమానికి రాబోయే రాష్ట్ర కేబినెట్ మీటింగ్లో నిర్ణయం తీసుకుంటామని ఆయన ప్రకటించారు. ఇకనుండి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు ఇతర అన్ని పథకాలను అధికారులే పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి అన్ని వర్గాల ప్రజలకు తగు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడానికి స్థలాలను గుర్తిస్తామని ఆయన తెలిపారు. నల్లగొండ నియోజక వర్గంతో పాటు నల్లగొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా నా శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ సూచన మేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేసి యువతను అన్ని రంగాలలో తీర్చిదిద్ది, వారికి ప్రయోజనం జరిగేలా చేస్తామన్నారు. త్వరలోనే టీచర్స్ రిక్రూట్మెంట్లు ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్-2 ఎగ్జామ్ ను నిర్వహిస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించాక కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రితో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రజలు తమ సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా పరిపాలన యంత్రాంగంతో చర్చించి తగు న్యాయం చేస్తామని ఆమె తెలిపారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాలకు చెందిన 244 మందికి ఒక్కొక్కరికి ఒక లక్ష 116 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మొత్తం 2 కోట్ల 44 లక్షల 28 వేల 304 రూపాయలకు సంబంధించిన చెక్కులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో బీసీ అండ్ ఈ బీసీ (153), ఎస్సీ (56), ఎస్టి (3), మైనార్టీ (66) మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డిఓ రవి, ఇంచార్జ్ మున్సిపల్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, నల్లగొండ తిప్పర్తి, కనగల్, జడ్పీటీసీలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, చెట్ల వెంకటేశం, ఎంపీపీలు మనిమద్దె సుమన్, నాగులవంచ నాగలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నల్లగొండను దేశంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా..

నల్లగొండ పట్టణాన్ని దేశంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలో రూ. 90 లక్షలతో శివాజీ నగర్ నుంచి వరంగల్ రోడ్డు వరకు రూ.1.30 లక్షలతో ఎన్జీ కళాశాల నుంచి రామగిరి వరకు చేపట్టే రోడ్డు వెడల్పు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గం నుంచి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి నల్లగొండ ప్రజ లు నాపై పెద్ద బాధ్యత పెట్టారని, మరింత బాధ్యత పెంచారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పి ఆర్ టి యూ తెలంగా ణ ముద్రించిన టేబుల్ క్యాలండర్ ను ఆవిష్కరించారు. అనంతరం పండ్ల మార్కెట్ వ్యాపారుల విజ్ఞప్తి మేరకు మార్కెట్ యా ర్డ్ ను సందర్శించి వ్యాపారుల సమస్యలను సావధానంగా విని సమస్యను పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకుందామని వ్యాపారు లకి తెలిపారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇంచార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఈ ఈ సత్య నారాయణ,అర్.డి. ఓ.రవి, ఎం.అర్. ఓ శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్ లు యామా కవిత దయాకర్, బోయినపల్లి శ్రీనివాస్, ఖయ్యూం బేగ్, వూట్కూరి వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గోగుల శ్రీనివాస్ యాదవ్, పి ఆర్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, కొడారి కృష్ణ, మారెడ్డి వెంకట్ రెడ్డి, జనగాం వెంకన్న గౌడ్, గుండగోని రవిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



క్రిటికల్‌కేర్ భవనానికి మంత్రి శంకుస్థాపన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్
జిల్లాకేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 23.75 కోట్లతో నిర్మించ నున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ భవనానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, ఎస్పి చందన దీప్తి, రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ డిఈ అజీజ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు, ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బ గోని రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస రెడ్డి, తదితరులు ఉన్నారు.

వాస్తవాలను నిర్భయంగా రాసేది నవతెలంగాణ



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్
సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన నిర్భయంగా వాస్తవాలు వెలికితీసి రాసే పత్రిక నవ తెలంగాణ దిన పత్రిక అని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్ అన్నారు. బుధవారం నాయకుని తండాలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన నవ తెలంగాణ దినపత్రిక 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నవ తెలంగాణ పత్రిక ప్రజా సమస్యలను గుర్తించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ బిచ్యాలు నాయక్, స్థానిక గ్రామ ఉపసర్పంచ్ సపావత్ సిరి సైదా నాయక్,యూత్ మండల నాయకులు మేరావత్ రంగసాయి, గ్రామ యూత్ అధ్యక్షులు మూడవత్ పాండు నాయక్, సపావత్ స్వామి నాయక్,సపావత్ మున్యా నాయక్, మేరావత్ స్వామి, మేరావత్ రంగా, మేరావత్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి అప్రజాస్వామికం

- ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్



నవతెలంగాణ-మర్రిగూడ
హైదరాబాద్‌లోని పంజాగుట్టలో జర్నలిస్ట్ చిలుక ప్రవీణ్‌పై బుధవారం గుర్తు తెలియని దుండగులు దాడిచేయడం అప్రజాస్వామికమైన చర్య అని నామాపురం ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. సమాజ హితవు కోరే జర్నలిస్టులపై ఇలాంటి దాడులకు పాల్పడడం అమానుషమన్నారు. జర్నలిస్టులపై దాడి అంటే ఒక విధంగా ప్రజాస్వామ్యాన్ని, పత్రికా స్వేచ్ఛని, ప్రజలగొంతును నుమలడమే అవుతుందన్నారు. ఇలాంటి చర్యలు మరల పునరావృత్తం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

మచ్చలేని మహానాయకుడు జ్యోతిబసు



నవతెలంగాణ-చిట్యాలటౌన్
అవినీతి మచ్చలేని మహానాయకులు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల మండలం తాళ్ళవెళ్ళంల గ్రామంలో బుధవారం నాడు కా, జ్యోతిబసు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ఇరువై నాలుగు సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం బెంగాల్ ముఖ్యమంత్రి గా పనిచేసిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జ్యోతిబసు ఈ తరం రాజకీయ నాయకులకు ఆదర్శ పాయుడని కొనియాడారు.అనంతరం జరిగిన సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశంలో తాళ్ళవెళ్ళంల నూతన కార్యదర్శి గా పామనుగుళ్ళ దశరథ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.నకిరేకంటి రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, గ్రామ శాఖ నాయకులు కట్ట వెంకటేశం,కొమ్మనపల్లి గోపాలు, దొడ్డి యాదయ్య, రవీందర్ పాల్గొన్నారు.

రేపు వర్షిత హాస్పిటల్‌లో ఉచిత మెగా వైద్యశిబిరం

- క్యాన్సర్, కిడ్నీ, గుండె పరీక్షలు

నవతెలంగాణ-మిర్యాలగూడ
మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్, హెచ్.పీ గ్యాస్ కార్యాలయం సమీపంలో గల వర్షిత హాస్పిటల్ లో లయన్స్ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఈనెల 19న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుకర్నాటి రమేష్,లింగయ్య,వర్షిత హాస్పిటల్ చైర్మన్ కూటాల రాంబాబులు తెలిపారు. బుధవారం స్థానికంగా మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అత్యంత ఖర్చుతో కూడిన క్యాన్సర్, కిడ్నీ, గుండె, సంబంధిత రోగనిర్ధారణ, పరీక్షలను పేదవారికి ఉచితంగా అందజేసే ఉద్దేశంతో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. 40 సంవత్సరాలు పైబడిన మహిళ పాప్ స్మియర్ పరీక్ష చేయించుకోవడం వలన క్యాన్సర్ లక్షణాలను తొలి దశలోనే నిర్ధారణ చేసుకుని, చికిత్స పొందటానికి అవకాశం ఉందన్నారు. గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం జరిపే ఇ సి జి,టుడి ఈకో పరీక్షలు, కిడ్నీ సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం జరిపే పరీక్షలు సుమారు 3వేల నుండి 5వేల వరకు ఉంటాయని, సామాన్యులకు అవి భారం కాకూడదన్న మానవతా దృక్పథంతో హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రిలో పనిచేసే వైద్యుల చేత ఉచితంగా అందజేసేందుకు ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రమాకాంత్ రెడ్డి, మూత్రపిండాల వైద్య నిపుణుడు డాక్టర్ అమన్ చంద్రపాండే, క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎల్. రోహిత్ రెడ్డి,డాక్టర్ నివాళిక లు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లువారు తెలిపారు.ఈ అవకాశాన్ని మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి బాబురావు, కె.ఎస్. ప్రసాద్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, రవీందర్ రెడ్డి, మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్) బి.ఎం. నాయుడు పాల్గొన్నారు.

అదుపుతప్పి ఆర్టీసీ బస్సు కారు ఢీ



నవతెలంగాణ-నాగార్జునసాగర్
ఆర్టీసీ బస్సు, కారు ఎదురెదురు ఢీకొన్న ఘటన నాగార్జునసాగర్ లో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు నాగార్జునసాగర్ హిల్ కాలని ముత్యాలమ్మ దేవాలయం డౌన్లోడ్ నల్గొండ నుండి మాచర్ల వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు అదుపు తప్పి మాచర్ల నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న కారు ఎదురెదురు ఢీకొన్నాయి.అదేసమయంలో వెనకాల నుండి మాచర్ల నుండి హైదరాబాద్ కు వెళుతున్న మరొక ఆర్టీసీ బస్సు ను డ్రైవర్ వేగాన్ని అదుపు చేయలేక కారు వెనకనుండి ఢీ కొట్టడంతో కారు నుజ్జునుజ్జయింది. కారులో ఆంధ్ర రైట్ బ్యాంక్ వైపు డ్యాం పై విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ డీఎస్పీ ప్రయనిస్తున్నారు.ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోహిత్ వేముల ఉద్యమ కెరటం



- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున
- తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు పందుల సైదులు

నవతెలంగాణ-నల్గొండ టౌన్
దేశ అత్యున్నత విశ్వవిద్యాలయంలో వివక్షతలకు ఎదురొడ్డి నిలిచిన అత్యున్నత ఉద్యమ కెరటం రోహిత్ వేముల అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు పందుల సైదులు కొనియాడారు. భారత సమాజంలో నెలకొన్నటువంటి అంతరాలు, వివక్షతలే వేముల రోహిత్ ఆత్మహత్యకు కారణమని అంతర్జాతీయ స్థాయిలో పౌర సమాజం వెలుగెత్తి చాటిందన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద కెవిపిఎస్,విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వేముల రోహిత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేముల రోహిత్‌ని స్మరించుకోవడం అంటే మనువాదంని కూకటివేళ్లతో పెకలించడమేనన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మతోన్మాదులు సృష్టించిన వివక్షత అసమానతలే వేముల రోహిత్ ఆత్మహత్యకు కారణమయ్యాయని అలాంటి దాన్ని పెంచి పోషిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత సభ్య సమాజం పైన ఉందన్నారు. ఉన్నత విశ్వవిద్యాలయాల్లో తిష్టవేసిన అమానుష కులవివక్ష కారణంగా ప్రాణాలొదిలిన రోహిత్ చావుకు కారకులయిన మనువాదులను శిక్షించాలంటూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చెలరేగినా.. నేటికీ రోహిత్‌కు న్యాయం దక్కలేదన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కరడుగట్టిన మనువాదుల కనుసన్నల్లో నడుస్తున్నదన్నారు.రోహిత్ దళితుడనే కారనంగానే నానా విదాల కులవివక్షకు గురిచేసి, హింసించి చివరకు ఆత్మహత్యకు పూనుకునేలా చేసిన మనువాదులను రక్షించడానికి పూనుకున్నారన్నారు. రోహిత్ ఆత్మహత్యకు ఒడిగట్టింది తెలంగాణ గడ్డపై కాబట్టి నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులెవరో తేల్చాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదన్నారు.వేముల రోహిత్ కేసులో దోషులను తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.యూనివర్సిటీలో అశాంతికి కారకుడైన వీసీ అప్పారావును తొలగించాలంటూ కేంద్రానికి సిఫార్సు చేస్తానంటూ అసెంబ్లీ వేదికగా హామీనిచ్చిన కేసీఆర్ ఆ తర్వాత ఆ హామీని గాలికొదిలే శారు అన్నారు.ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కౌన్సిల్ తన 31వ సమావేశంలో రోహిత్‌కు న్యాయం దక్కేలా చర్యలు తీసుకోవాలంటూ భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. రోహిత్ ఆత్మహత్య దేశవ్యాప్తంగా ఎంతో మంది యువతీ యువకులను తట్టిలేపి... అమానవీయ కుల వ్యవస్థను వదిలించుకునే దిశలో ఉద్యమించేట్లు చేసిందని పేర్కొన్నారు. గతాన్ని మించిన స్థాయిలో నేడు ఐక్యతను, పోరాట పటిమను ప్రదర్శిస్తూ దేశంలోని దళిత, బహుజన, వామపక్ష శ్రేణులు ఉద్యమిస్తున్నాయని, ఈ పరిణామాలన్నీ వేముల రోహిత్ త్యాగం వృధాగా పోలేదన్న సత్యాన్ని నిరూపిస్తున్నాయి.ఈ ఐక్య పోరాటంలో రోహిత్ సజీవుడై వున్నాడని వారన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు,గాదె నర్సింహ్మ, సామాజిక కార్యకర్తలు భట్టు నవీన్, పోతేపాక నవీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమీక్ష

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్
జిల్లా కేంద్రంలోని అర్డిఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఎస్పి చందన దీప్తి, మున్సిపల్ అధికారులతో స్కిల్ డెవలప్మెంట్‌పై సమీక్షించారు. జిల్లాలో నిరుద్యోగులకు అందించాల్సిన స్కిల్ డెవలప్మెంట్‌కు సంబంధించి సెంచూరియన్ యూనివర్సిటీ ప్రతినిధులతో జూమ్ మీటింగ్ ద్వారా వారు అందిస్తున్న ట్రైనింగ్స్ కోర్సుల గురించి తెలుసుకున్నారు. కమర్షియల్ వెహికిల్ మెయింటనెన్స్, ?మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ?హైడ్రాలిక్ మెషిన్ ట్రైనింగ్,అడ్వాన్స్ వుడ్ ఇంజినీరింగ్, అపెరల్ మ్యాన్యాక్చరింగ్, ?ట్రాన్స్ ఫార్మర్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ సిస్టమ్, ?కేఫ్ కాఫీ డే, వంటి బిజినెస్ మోడల్స్ ట్రైనింగ్, ఉపాధి కల్పన గురించి యూనివర్సిటీ ప్రతినిధులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.దీంతో పాటు నల్గొండ పట్టణం క్లాక్ టవర్ వద్ద కళాభారతి నిర్మాణం, అందులో కల్పించాల్సిన సౌకర్యాల కల్పన గురించి కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులకు దిశనిర్దేశం చేసారు. ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు,అర్డిఓ రవి,మున్సిపల్ ఈఈ. రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి మోసపోవద్దు

- ఎస్పీ చందనా దీప్తి
- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- లింక్‌లను మెసేజ్‌లను క్లిక్ చేసి మోసపోవద్దు



నవతెలంగాణ-నల్గొండటౌన్
మోసపూరితమైన ఆన్‌లైన్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి మోసపోవద్దని జిల్లా ఎస్పీ చందన దీప్తి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆన్ లైన్ యాప్‌లలో అధిక వడ్డీ ఆశ చూపి, పెట్టుబడికి రెట్టిపు సొమ్ము వస్తాయని అనేక మంది అమాయకులని మోసం చేస్తున్న కేసులు ఈ మధ్య కాలంలో చాలా నమోదు అవుతున్నాయని తెలిపారు. సైబర్ నేరగాళు రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఆసరా చేసుకుని అమాయక ప్రజలను అధిక వడ్డీ ఆశా చూపి పెట్టిన పెట్టుబడి కంటే అధిక డబ్బులు వస్తాయని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు,మెసేజ్ లు క్లిక్ చేయకూడని, నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారని ,అంతే కాకుండా వైద్య సహాయం,పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారని తెలిపారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్ లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ యొక్క డేటా మొత్తం తమ అధీనం లోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కాబట్టి ఎవరు అలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయకూడదు అని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ 155260 కి కాల్ చేసి తెలుపాలని అన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

సైబర్ నేరగాళ్లు చెప్పే మాటలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదని, సెల్ ఫోన్లకు వచ్చే కేవైసి అప్డేట్ మెసేజ్లు, బ్యాంక్ రుణాలు ఇప్పిస్తామని చెప్పే మాటలు నమ్మకూడదన్నారు. బహుమతులు వస్తాయంటు పంపే లింకులు క్లిక్ చేయకూడదని, సోషల్ మీడియా వేదికగా ఎవరికి బ్యాంకు యొక్క ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు ఓటిపిలు తెలియచేయ కూడదని సూచించారు.

వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

- మహిళ లెక్చరర్ లను వేధించినా చర్యలు శూన్యం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్



నవతెలంగాణ-మిర్యాలగూడ
హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబుద్దులు చెప్పాల్సిన ప్రిన్సిపాల్ అదే కళాశాలలో పని చేస్తున్నా ఓ మహిళల లెక్చరర్ ను లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఈ సెంపి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఇంటర్ బోర్డు కార్యదర్శి కూడా ఫిర్యాదు చేశారని విచారణ కోసం ఆదేశిస్తే విచారణ జరిపి సుమారు రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకు చర్యలు తీసుకోలేదన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పే ఈ ప్రభుత్వాలు ఓ మహిళ లెక్చరర్ కు అన్యాయం జరిగిన పట్టించుకోవడం లేదన్నారు ప్రిన్సిపల్ కులం అహంభావంతో డబ్బులు వెదజల్లి అందరిని మేనేజ్ చేస్తున్నాడని విమర్శించారు ప్రస్తుతం పరీశీల సమయం కావడంతో ముందు అధ్యాపకురాలకు సపోర్ట్ చేసిన విద్యార్థుల పట్ల చేస్తున్నాడని పరీక్షల్లో ఎలా పాస్ అవుతారో చూస్తానని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, డివిజన్ అధ్యక్షుడు జగన్, రవి, తరుణ్, కృష్ణ, చందు, ప్రవీణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఎస్సై



నవతెలంగాణ-చిట్యాలటౌన్
చిట్యాల మండలం గుంద్రాంపల్లిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్ మ్యాచ్ ను బుధవారం ప్రారంభించిన చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుడ్యానికి సోదర భావం పెంపొందించుటకు ఉపయోగపడతాయని అన్నారు ఎస్సై కొంతసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

బల్మూర్ వెంకట్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడం హర్షణీయం

నవతెలంగాణ-డిండి
ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ కి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లుగా తెలంగాణ విద్యార్థులకు, నిరుద్యోగులకు ప్రతి అంశంలో తోడుగా వుంటూ, పలు సార్లు జైలుకు వెళ్లి పార్టీ బలోపేతానికి పోరాటం చేశారన్నారు.



'హిట్అండ్ రన్‌ను రద్దుచేయాలి'

నవతెలంగాణ-మఠంపల్లి

కేంద్రప్రభుత్వం తీసుకు వస్తున్న హిట్ అండ్ రన్‌ను రద్దుచేయాలని డ్రైవర్లు డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బానోతు నాగులు,కంటూ ఎల్లయ్య, బొడ్డుపల్లి సైదులు,తిక్క వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన ఉయ్యాల లింగయ్య కుటుంబానికి ఎన్టీఆర్‌కాలనీ యూత్ ఆధ్వర్యంలో రూ.17500 ఆర్థికసాయాన్ని పది రోజుల కింద శబరిమలలో ఇరుముడికి వెళ్లిన సందర్భంలో అక్కడ గుండెపోటుతో మృతి చెందిన ఉయ్యాల లింగయ్య కుటుంబానికి బుదవారం దశ దిన కార్యక్రమంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కొడదల లక్ష్మణ్,ఉరుకుప్పల వీరేష్,ఓర్సు లింగరాజు,నల్లగొండ వీరన్న, వరికుప్పల ఏడుకొండలు, వరికుప్పలఎల్లయ్య,వరికుప్పలకనకయ్య, అనిల్, ప్రశాంత్, రవి, నవీన్, అంజయ్య, భిక్షం, వెంకన్న, లింగయ్య, రాంబాబు,రవీందర్, మట్టయ్య అవిలేష్, వెంకటేష్, సాయికృష్ణ, మధు, నాగయ్య, లింగయ్య, ఉపేందర్, గణేష్, సందీప్, వెంకట్, రాములు, శేఖర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మీ

నవతెలంగాణ-తిరుమలగిరి

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఒక వరమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను 28 మంది లబ్దిదారులకు అందజేశారు.అనంతరం మాట్లాడారు.ఆడపిల్లల కన్న తల్లిదండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ఈ పథకం కొంతమేర ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాల్లో భాగంగా ఈ కళ్యాణ లక్ష్మి పేరును కొద్దిగా నామకరణం చేసి పెళ్లి చేసుకునే ఆడబిడ్డలు అందరికీ రూ.1,00,116 రూపాయలతో పాటు తులం బంగారం ఇచ్చే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ పథకం త్వరలోనే అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమన్నారు.తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలు జరిగి మహిళలందరూ నేడు ఉచిత ప్రయాణం చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. అదేవిధంగా రాజు ఆరోగ్య శ్రీ బీమా పథకం కింద 10,00,000 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ అమలు జరిగిందన్నారు. మిగిలిన గ్యారెంటీ పథకాలు కూడా త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలవుతాయన్నారు. తనకు ఓటు వేసి గెలిపించిన తుంగతుర్తి నియోజకవర్గానికి రుణపడి ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి, వైస్ఎంపీపీ బొడ్డు సుజాత, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్,తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోవాలి

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో నూతనంగా గృహ నిర్మాణాలు చేయువారు తప్పనిసరిగా గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోవాలని మండల పంచాయతీ అధికారి డా.దారా శ్రీనివాస్ సూచించారు.మండల పంచాయతీ అధికారి ప్రతినెలా గ్రామపంచాయతీల తనిఖీల్లో భాగంగా బుధవారం వర్ధమానుకోట గ్రామ పంచాయతీ తనిఖీ చేశారు.గ్రామంలో పారిశుధ్యం, నూతన గృహనిర్మాణాల పరిశీలించారు. పారిశుధ్యంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇంటిలో ఇంకుడుగుంత నిర్మాణం చేసుకో వాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సిబ్బంది నిత్యం గ్రామంలో తిరుగుతూ అనుమతి లేని నూతన గృహనిర్మాణాలు గుర్తించి అనుమతి పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్ల మీదకు నీరువదిలి అపరిశుభ్ర వాతావరణం కల్పించే వారిని గుర్తించి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఇంటి యజమానులు కూడా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలి అంటే గృహనిర్మాణ అనుమతులు తీసుకోవాలన్నారు.అలాగే గ్రామంలో లైటింగ్, తాగునీరు,రోడ్లు,మురుగు కాలువలు, పారిశుధ్య కార్యక్రమాలు లాంటి అభివృద్ధి పనులు జరగాలన్నా అందరూ ఇంటిపన్నులు తప్పనిసరిగా చెల్లించి గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- నలుగురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-నూతనకల్

కారు బైక్ ఢీకొని ఒకరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం అర్ధరాత్రి మండల కేంద్రంలోని గుండ్లసింగారం హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో చోటు చేసుకుంది.ఎస్సై సీహెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.తొర్రూర్ నుండి సూర్యాపేటకు వెళ్తున్న కారు సూర్యాపేట నుండి దంతాలపల్లి వెళ్తున్న బైక్‌ను ఢీకొనడంతో బైక్ చోదకుడైన తూర్పాటి గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.బైక్‌పై వస్తున్న పెండం శ్రీను, దానబోయిన సమ్మయ్య, రోహితులతో పాటు డ్రైవర్ చిన్నపాక చందులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారాన్ని తెలుసుకున్న పోలీసు సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని బాధితులను చికిత్స నిమిత్తం 108 ద్వారా సూర్యాపేట ఏరియాహాస్పిటల్‌కు తరలించారు.మృతుని పెద్దమ్మ ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



భూపోరాట నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

- పేదలందరికీ ఇళ్ల స్థలాల పట్టాలివ్వాలి
- వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లిసైదులు

నవతెలంగాణ-సూర్యాపేట

జగిత్యాల జిల్లాలో భూపోరాట నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మల్లు వెంకట్‌నర్సింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.జగిత్యాల జిల్లాకేంద్రంలోని సర్వేనెంబర్ 437లో సుమారు 387 ఎకరాలలో ఇండ్లు లేని పేదలను సమీకరించి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న సుమారు 4 వేల మంది పేదల గుడిసెలను అర్ధరాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు దౌర్జన్యంగా జేసీబీలతో గుడిసెలను తొలగించి నిప్పంటించారన్నారు.గుడిసెలు తగులబెడుతున్న క్రమంలో ఇటువంటి చర్య సరికాదన్నారు.అడ్డుకున్న 30 మంది భూపోరాట నాయకులు, పేదలపై అక్రమ కేసులు బనాయించి 9 మందిని జైలుకు పంపడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే నేతలనువిడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తారని భావించిన పేదలపై నెల రోజులలో పేదలపై దౌర్జన్యంగా దాడులు చేయడం సిగ్గుమాలిన చర్యని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇళ్లస్థలాలతో పాటు రూ.15 లక్షల ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు.ఇండ్ల నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీని నిలబెట్టుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం పాల్గొన్నారు.



క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

- ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ వాణి శ్రీకాంత్‌రాజు తాడోజువాణి శ్రీకాంత్‌రాజ్

నవతెలంగాణ-నూతనకల్

క్రీడలు శారీరక,మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ వాణి శ్రీకాంత్ రాజు అన్నారు.బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పెరియార్ క్రికెట్ ఆధ్వర్యంలో 12 రోజులుగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతి సూర్యాపేట రూ.వేలు, ద్వితీయ బహుమతి చిల్పకుంట్ల రూ.15 వేలు,తృతీయ బహుమతి నూతనకల్‌రూ.10 వేల నగదుతో పాటు షీల్డ్‌ను బహుమతిగా అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాపోటీలలో గెలుపోటములు సహజమన్నారు.గెలిచిన వారూఇంకా ఆటను మెరుగుపరుచుకోవాలన్నారు.ఓడిపోయిన వారు జరిగిన క్రీడలో తప్పులను సవరించుకొని మరోసారి గెలుపు కోసం తీవ్ర ప్రయత్నం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు బాణాల సుదర్శన్‌రెడ్డి,పంతం లింగయ్య, పిడమర్తి రమేశ్, బిక్కి బుచ్చయ్య, సీఐఅంజపల్లి నాగమల్లు ఆరాధ్య ఫౌండేషన్ నియోజకవర్గ నాయకులు, గుగులోతు జైపాల్, క్రీడాకారులు సుధాకర్, విద్యాసాగర్,రమేశ్, పర్ష సునీల్, తదితర పాల్గొన్నారు.



అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులు చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరబోయినరవి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులు వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో జరిగిన గ్రామశాఖ సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటికి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.అనేకమంది ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించారని, వాటికి నేటి వరకు బిల్లులు రాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్నికలముందు ఇచ్చిన ఆరు వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సొంత ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రెండేండ్లుగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళల పింఛన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఎన్నికల హామీ ప్రకారం పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులకు కూలీ బంధు పథకం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గ్రామ కార్యదర్శి కొండేటి రాములు, గోగుల సోమయ్య, చిన్ను రవీందర్‌రెడ్డి, కొండేటి కృష్ణయ్య, బోగరాజు సోమయ్య, చెన్ను యలమందమ్మ, వీరస్వామి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



రూ.8 లక్షలతో ఖబరస్థాన్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం సోదరులు

నవతెలంగాణ-పాలకవీడు

మండలపరిధిలోని ఎల్లాపురం గ్రామంలో కబ్రహస్తాన్ ప్రహరీ నిర్మాణానికి ఎంపీపీ గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటారన్నారు.గ్రామంలోని ముస్లిం సోదరులకు ఇచ్చిన హామీ మేరకు ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించారని గుర్తు చేశారు.పాలకీడు మండలంలో జరగాల్సిన అభివృద్ధిపై పూర్తిస్థాయి అవగాహన ఉత్తం కుమార్‌రెడ్డికి ఉందన్నారు.గత ప్రభుత్వంలో సైతం ఎంపీపీహోదాలో అనేక మండల సర్వసభ్య సమావేశాలకు ఉత్తం హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తీగల శేసిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్‌రెడ్డి, నాయకులు తీగల వెంకటరెడ్డి, వార్డు సభ్యులు అజీజ్, చాంద్‌బాషా, ఖయ్యూమ్, అజిమ్, రషీద్, అన్వర్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అంటేనే హరిజనులు,గిరిజనుల పార్టీ

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన తండాలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ అంటేనే హరిజనుల, గిరిజనుల పార్టీ అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.తిరుమలగిరి మండలంలోని చింతలకుంటతండా, మర్రికుంటతండా గ్రామాలలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో తండాలు గ్రామాలకు దూరంగా ఉండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోని గిరిజన తండాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోని సరైన న్యాయం జరిగిందన్నారు.గిరిజనులకు ఎస్సీలకు గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమే న్యాయం చేసిందన్నారు.ఎస్సీ, ఎస్టీలకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వారికి ప్రత్యేక హోదా కల్పించిన ఘనత ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఆనాడు దళిత గిరిజనులకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అని చెప్పారు. 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక కింద ఎస్సీ, ఎస్టీ, బీసీల మైనార్టీలకు న్యాయం జరిగిందన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే సోనియాగాంధీ ఆదేశాల మేరకు 6 గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే రెండు పథకాలను అమలు చేసి చరిత్ర సృష్టించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఇటీవల జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ తప్పకుండా పథకాలు లబ్ది చేకూరుతాయని చెప్పారు. రోడ్డు సౌకర్యం, మంచినీరు, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించేందుకు తాను తన శక్తివంచన లేకుండా కృషి చేస్తాననిచెప్పారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అండగా ఉంటూ వారికి రుణపడి ఉంటానని చెప్పారు. త్వరలోనే మర్రికుంట తండాకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపడతానని చెప్పారు.గిరిజనతండాల్లో కావలసిన మౌలికవసతుల కల్పనకు తాను జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం చింతలకుంటతండా, మర్రికుంటతండా సర్పంచులు జాటోత్‌రవి,ధరావత్ దేవానాయక్‌లు తన పాలకవర్గంతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమరుగోమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, వైస్ఎంపీపీ బొడ్డు సుజాత, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి,ఎంపిఓ మారయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు జాటోత్ మోహన, ధరావత్ మోహన్, లకుపతి,సక్రు, బాలాజీ, రవి, సోడా, యాకయ్య, శ్రీనివాస్, మంగీలాల్, మంగు, భాస్కర్, సోమని, భాష తదితరులు పాల్గొన్నారు.





కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మఠంపల్లి

అన్నిరంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్‌మియా అన్నారు.బుధవారం ఆసంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో గుర్రం లింగమ్మ,ఎం మైసయ్య, కె గురువారెడ్డి, దేవదానం, షేక్ లాలాసాహెబ్, శాంతికుమారి, పొడిశెట్టి రాము, పద్మ, సాలమ్మ, చింతమల్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.





సిలిండర్ పేలి ఇద్దరికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇంట్లో సిలిండర్ ప్రమాదవశాత్తు పేలి ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండలపరిధిలోని ఏనేకుంటతండాలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన బానోతు అమ్రూనాయక్,తన మనవరాలు జోష్ణతో కలిసి ఉండగా ఇంట్లో గ్యాస్ లీక్ అయి ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో వారు ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.వారిని వెంటనే చికిత్స నిమిత్తం తుంగతుర్తి ఏరియాస్పత్రికి తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించినట్టు బంధువులు తెలిపారు.

అతిథిఆధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు అతిధి ఆధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ మలిరెడ్డి భీమార్జున్‌రెడ్డి తెలిపారు.జనరల్ ఓబీసీ అభ్యర్థులకు పీజీలోలో 55శాతం మార్కులు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉండాలన్నారు. పీహెచ్డీ నెట్ స్లేట్ అదనపు అర్హతలు ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఈనెల 18 నుండి 20 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

19న దొడ్డ నర్సయ్య 25వ వర్ధంతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 19వ తేదీన చిలుకూరు మండలకేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎమ్మెల్యే దొడ్డ నర్సయ్య 25 వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు.భీమిరెడ్డి నర్సింహారెడ్డి,కమాండర్ గాను దొడ్డ నరసయ్య అసిస్టెంట్ కమాండర్ గాను తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని రజాకార్లకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారన్నారు.వర్ధంతి కార్యక్రమానికి భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హాజరవు తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కంబాల శ్రీనివాస్, ఎల్లావులరాములు, గుండు వెంకటేశ్వర్లు,మండవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | జనవరి 18. 2024 | www.navatelangana.com



రూ.5వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన కోట మహంకాళి అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుటుంబానికి ఆ గ్రామ ఉప సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ రూ.5వేల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు.

శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన హరిశంకర్



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రంలో మంగళవారం రాత్రి గడ్డం శంకర్ తల్లి ఇటీవల మృతి చెందింది. బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సుధా గాని ఫౌండేషన్ చైర్మెన్ సుదగాని హరిశంకర్ గౌడ్ శంకర్‌ను పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్లాన్ రూపొందించాలి

- 27లో ఒక గ్రామసభలో తీర్మానాలు చేపట్టాలి
- కలెక్టర్ హనుమంతు కే.జెండగే



నవతెలంగాణ -భువనగిరిరూరల్

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్లాన్ రూపొందించి ఈనెల 27 లోగా గ్రామ సభలలో తీర్మానాలు చేపట్టాలని, ఉపాధి హామీ పనులలో కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారులు, ఏపీఓలు, టీసీలతో ఆయన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్లాన్ , తీర్మానాలు, ఉపాధి హామీ పనులను మండలాల వారిగా సమీక్షించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల సమన్వయంతో 2024-25 సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ సెక్రటరీ నోడల్ అధికారిగా గ్రామ అభివృద్ధి ప్లాన్ రూపొందించుకొని ఈనెల 27 న గ్రామ సభల ద్వారా తీర్మాణాలు రూపొందించాలని, జనవరి 31 లోగా సంబధిత ఆన్లైన్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. గ్రామ పంచాయితీలలో చేపట్టిన పనుల తీర్మాణాలను పరిశీలించి గ్రామ పంచాయితీలలో కవర్ కాని పనులను మండల స్థాయి అభివృద్ధి ప్లాన్ ద్వారా వచ్చే ఫిబ్రవరి 7 వ తేదీలోగా తీర్మానం చేపట్టి 10 వ తేదీలోగా అప్ లోడ్ చేయాలని, అలాగే జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 16 లోపు తీర్మానం పూర్తి చేసి 20 వ తేదీ లోగా అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీరు, తదితర గ్రామ పంచాయితీల అవసరాలను, అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని తీర్మానాలు చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో ఎలాంటి అలసత్వం ఉండవద్దని, గ్రామాల అభివృద్ధికి ఏ పనులు చేపడితే బాగుంటుందో క్షేత్రస్థాయిలో పనులు గుర్తించాలని, పనులపై స్పష్టమైన అవగాహన ఉండాలని, గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ అవసరాలను బట్టి తీర్మానించిన పనులను త్వరితగతిన ఆమోదం పొంది పనులను ప్రారంభించాలని, ప్రధానమైన పనులు ఫామ్ పాండ్స్, ఫిష్ పాండ్స్, ఇంకుడు గుంతలు, నీటి సంరక్షణ పనులు, వ్యవసాయ అనుబంధ పనులు, వ్యక్తిగత పనులకు ప్రాధాన్యతనిచ్చేలా పనులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని, పనులకు హాజరు అయ్యే కూలీలకు వంద శాతం మొబైల్ యాప్ ద్వారా హాజరు చేపట్టాలని, చేసిన పనులకు భువన సాఫ్ట్ వేర్ లో అప్లోడ్ చేయాలని, పనులలో నాణ్యత పాటించాలని, ఎంబి రికార్డులు చేపట్టి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛభారత్ సంబంధించి అన్ని కార్యాలయాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛ భారత్ పారిశుధ్యం పనులపై ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని, మురికి కాలువల చివరి భాగంలో ప్రజలకు అవసరమైన కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి పారిశుధ్యం మెరుగుపరచాలని తెలిపారు. నర్సరీలలో అన్ని మొక్కలు వంద శాతం బ్రతికేలా, పెరిగేలా సంరక్షణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని, నర్సరీలలో ప్రజలకు అవసరమైన కరివేపాకు, కుంకుడు, గంగరేగి, సీతాఫలం, ఈత, బొడ్డుమల్లె, సీతమ్మ జెడ, కాగితం పూల చెట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం వాటరింగ్ డే చేపట్టి ప్లాంటేషన్ మొక్కలకు వాటరింగ్ చేపట్టాలని, సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేయాలని తెలిపారు. మండల కార్యాలయాలు, పరిసరాలు ఎలాంటి చెత్తచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండాలని, అలాగే ఉపాధి హామీ సంబంధించిన రికార్డులు, రిజిష్టర్ల నిర్వహణ శుభ్రంగా, క్రమపద్ధతిగా ఉండాలని, సరైన చోట వాటిని భద్రపరచాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా పరిషత్ ముఖ కార్యనిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎపిడి శ్యామల, పాల్గొన్నారు.



చైనా మాంజతో ఇరువురికి గాయాలు

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

చైనా మాంజతో ఇద్దరికి గాయాలైన సంఘటన పట్టణకేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణ కేంద్రానికి చెందిన రంజిత్ కుమార్ స్థానిక విజయదుర్గ రైస్ మిల్లు హమాలీ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఇంటి దగ్గర భోజనం చేసి తిరిగి మళ్లీ రైస్ మిల్ వద్దకు బైక్ పైకి వెళ్తుండగా పాతకోటలో ఒక్కసారిగా రోడ్డుపై చైనా మంజ ఎదురొచ్చి మెడకు తగలింది. మెడకు తీవ్ర గాయం కావడంతో వెంటనే ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అదేవిధంగా శివ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన వీబీకేగా పని చేస్తున్న మేకల సునీత రెడ్డి పని నిమిత్తం వెలుగు ఆఫీస్ కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో స్థానిక సాయిరాం థియేటర్ శివాజీ విగ్రహం వద్ద రోడ్డుపై చైనామాంజ గొంతుకు తగలడంతో మెడకు తీవ్ర గాయమైంది. కాగా తను హెల్మెట్ ధరించి ఉండటంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. లేకపోతే మెడ పూర్తిగా కట్ అయ్యే ప్రమాదం ఉండేది బాధితులు స్థానికులు తెలిపారు. స్థానిక దుకాణదారులు చైనా మాంజలు పిల్లలకువిక్రయిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. వెంటనే వీటిని నిషేధించాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

రాష్ట్ర , జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పేరపు రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు పట్టణంలో బుధవారం సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కులగనన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రతిపాదికన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, క్యాబినెట్ విస్తరణలో బీసీలకు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బీసీ భవనం ఏర్పాటుకు ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, ఎగ్గిడి రవి,జట్ట సిద్దులు,జనగాం శంకరయ్య,ఖమ్మం పెళ్లి శ్రీరాములు , బేతి రమేష్, జంపాల ఆంజనేయులు, శంకర్, రామచంద్రం, వట్టిపల్లి రాజు పాల్గొన్నారు.

ముఠామేస్త్రి లింగయ్య హత్య కేసును ఛేదించాలని నిరసన



నవతెలంగాణ -రామన్నపేట

గతేడాది ఆగస్టు 3న సూర్యాపేట జిల్లా, కాసరబాధ గ్రామ జమున నగర్ కు చెందిన మండలంలోని ముఠామేస్త్రి వానరాశి లింగయ్య రామన్నపేట మండలంలోని నిదాన్ పల్లి గ్రామ శివారులో హత్యకు గురైన కేసును చేదించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సిఐ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, అనంతరం సీఐ మోతీ రాము కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ఆ పార్టీ అధ్యక్షులు రాంబాబు, యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ యతకుల వెంకన్న మాట్లాడుతూ హత్య జరిగి నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు అత్యకు సంబంధించిన వివరాలు తెలియ రాలేదని వారన్నారు. పోలీసులు నిర్లక్ష్యాన్ని వీడి సత్వరమే కేసు చేదించాలని వారి డిమాండ్ చేశారు. హత్య చేసిన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న వారం పది రోజుల్లో కేసు చేదనలో పురోగతి ఉండాలని లేని పక్షంలో ఆందోళనకు కార్యచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు గాలయ్య, గిరి, ఎల్లన్న, మండల కన్వీనర్ అశోక్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని అధికారులు,ఉద్యోగులు



నవతెలంగాణ- రామన్నపేట

ఒకపక్క ఉద్యోగాలు దొరకక నిరుద్యోగ యువత అలమటించిపోతుంటే మరో పక్క ఉద్యోగాలు ఉన్నవారు బాధ్యతగా ఉద్యోగ ధర్మాన్ని, బాధ్యతలను నిర్వహించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కొందరు ఉన్నత స్థాయి ఉద్యోగులు పాలితులకు సేవ చేయకుండా పాలకులకు దాసోహం అవుతున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ వేతనం పొందే ఏ ఉద్యోగైన తన బాధ్యతను గుర్తించి చిత్తశుద్ధితో తన వృత్తిధర్మాన్ని నిర్వర్తిస్తే ఏ సమస్యలు, విమర్శలు, ఆరోపణలు ఉండవు కానీ, ఉద్యోగ ఫలాన్ని అనుభవిస్తూ మరోచోట అనధికార ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఆ ఫలాన్ని కూడా పొందుతుండడం ద్రోహమే అనవచ్చు. కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడం అటు ఉంచి రియల్ ఎస్టేట్, ఇతర ఫైనాన్షియల్ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో నామమాత్రంగా విధులు నిర్వహిస్తూ ప్రవేట్ ప్రాక్టీస్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో తిరిగే రెవెన్యూ, ఇంజనీరింగ్, లేబర్, నీటిపారుదల, ఆర్ అండ్ బి ఇతర కొన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు ఎక్కడ విధులు నిర్వహిస్తారో తెలియదు కానీ అవసరం ఉండి ఫోన్ చేస్తే మీటింగులనో, ఆఫీస్ పనుల పైన వెళ్ళామని సమాధానమిస్తున్నారు. ప్రభుత్వాలు ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నప్పటికీ ఉద్యోగుల తీరులో మార్పు రావడం లేదన్నది జగమెరిగిన సత్యం.

ప్రభుత్వ వైద్యుల తీరు మరింత దారుణం

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల తీరు మరింత అధ్వానంగా తయారైందనే ఆరోపణలు ఉన్నాయి. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 9 గంటలకు వైద్యులు విధుల్లోకి రావాల్సి ఉండగా 10:30 వరకు అందుబాటులోకి రాలేదు. గంటలు తరబడి రోగులు వైద్యుల కోసం ఎదురుచూస్తూ కనిపించారు. నైట్ డ్యూటీలో ఉన్న వైద్యులు కూడా ఓపీ రోగులను పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు పడక తప్పలేదు. ప్రతి బుధవారం గర్భిణులను పరీక్షించే దినం అయినప్పటికీ గైనకాలజిస్ట్ వైద్యులు కూడా ఆలస్యంగానే విధులకు హాజరయ్యారు. ఆలస్యంగా విధులకు హాజరైన గైనకాలజిస్ట్ గర్భిణులను పరీక్షించి రానున్న మూడు నాలుగు రోజుల్లో ప్రసవం కావలసిన వారిని చౌటుప్పల్ కు వెళ్లి స్కానింగ్ తీసుకురావాలని సూచించడంతో ఆందోళనకు గురయ్యారు. నిండు గర్భిణీలు 25 కిలోమీటర్లు ఉన్న చౌటుప్పల్ కు వెళ్లడం ఎంత వ్యయ ప్రయాసతో కూడుకున్న పనో ఆ వైద్యురాలు గుర్తించకపోవడం బాధాకరం. డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టకోవడం మరింత విచారకరం. ఇటీవల ఈ వైద్యురాలపై కొందరు గర్భిణీలు సూపరిండెంట్ కు ఫిర్యాదు చేసిన తీరు మారకపోవడం బాధాకరం. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు ఉన్నత



స్థాయి ఉద్యోగులతో పాటు సిబ్బంది సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులకు మొదటి తారికే వేతనాలు ఇస్తామని ప్రకటించిన మాదిరిగా సమయానికి కార్యాలయాలకు వచ్చి బాధ్యతాయుతకంగా ఉద్యోగ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు..



నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని బండ సోమరం గ్రామంలో కానుగొంటి రాములు మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులకు దత్తాత్రేయ ఫౌండేషన్ ద్వారా మాజీ జెడ్పీటీసీ గుండేటి విజయ దత్తాత్రి సహకారంతో రూ.5వేల గ్రామ సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్ , మాజీ సర్పంచ్ సురూపంగ మాధవి అయిలయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల ప్రభాకర్ రెడ్డి, జువ్వగాని బాలస్వామి, దాసారపు నర్సింహ, దంతూరి శ్రీనివాస్, ఏమాళ్ల జైపాల్, నల్లమాసు జంగయ్య, మర్రిపల్లి శ్రీనివాస్, వల్లందసు దామోదర్, సురూపంగ కిష్టయ్య పాల్గొన్నారు.



బియ్యం పంపిణీ

నవతెలంగాణ -రాజాపేట

రాజపేట మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన రాజమైన లక్ష్మి బుధవారం మృతిచెందింది. వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాల్ద శ్రీకాంత్ , దొరగొల్ల నాగులు, బాలయ్య నాగరాజు, శ్రీను, పయ్యావుల ఎల్లయ్య, నవీన్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అభ్యర్థులకు సన్మానం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే ఎమ్మెల్యే కోట లో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు బాలుమూరు వెంకట్‌లను నియమిస్తున్నట్టు ప్రకటించింది. హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ , మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ వారిని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.



ఆధార్‌సెంటర్‌ని ప్రారంభించాలనివినతి

నవతెలంగాణ -రాజాపేట

రాజాపేట మండలంలో ఆధార్ సెంటర్‌ని ప్రారంభించాలని కోరుతూ ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బొడ్డుల నగేష్ కుమార్ బుధవారం తహసీల్దార్ దామోదర్ యాదవ్‌కి వినతి పత్రం అందజేశారు. రాజాపేట మండలంలోని ప్రజలు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు చేయడానికి ,కొత్త ఆధార్ కార్డులు తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని దూర ప్రాంతాలైన ఆలేరు యాదగిరిగుట్ట , భువనగిరికి వెళ్లి మార్పులు చేపించుకోవాల్సి వస్తుందని దీనివల్ల చిన్న పనికి ఒక రోజు సమయం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే పనికి చాలా సార్లు తిరగాల్సి వస్తుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకానికి , ఇతర పనులకు ఆధార్ కార్డు లింక్ చేయడంతో, ఆధార్ కార్డులో మార్పులు ,చేర్పులు చాలా అవసరమవుతున్నాయన్నారు. ఆధార్ కార్డు ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ అవసరం చాలా ఉందని పేర్కొన్నారు. త్వరగా ఆధార్ కార్డ్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ ప్రారంభించేందుకు కృషి చేయాలని కోరారు.



ఆర్థిక సహాయం అందజేసిన జాంబవ మహాసేన

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో గతవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన ముత్యాల నర్సమ్మ కుటుంబానికి జాంబవ మహాసేన రూ 12,800 ల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేసింది. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల మల్లేష్, ముత్యాల భిక్షపతి, నోముల రాజశేఖర్, నోముల శ్రీరాములు, నోముల స్వామి, నోముల పర్వతాలు, నోముల నరసింహ, నోముల సుదర్శన్, ముత్యాల దానయ్య, ముత్యాల శివ, నోముల విష్ణు, చిప్పలపల్లి రాములు, చిప్పలపల్లి ముత్తయ్య ముత్యాల ఉపేందర్, ముత్యాల మహేష్, ముత్యాల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి 6నెలల జైలు, రూ.3.9 లక్షల పరిహారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

చెల్లని చెక్కు ఇచ్చారన్న ఆరోపణ రుజువు కావడంతో చింత యల్లయ్య అనే వ్యక్తికి 6నెలల జైలు శిక్ష, రూ.3.95లక్షలు పరిహారం చెల్లించాలని స్థానిక మొదటి అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బిఎస్ఎన్. సుమాబాల బుధవారం తీర్పునిచ్చారు. నల్లగొండ జిల్లా పానగల్లుకు చెందిన చింత యల్లయ్య తన అవసరాల నిమిత్తం రూ.3 లక్షలు 24 ఫిబ్రవరి 2018లో వాది తండు నాగేష్ వద్ద అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించేందుకు రూ.3లక్షలకు యల్లయ్య చెక్కు ఇచ్చారు. డబ్బుల కోసం నాగేష్ చెక్కు బ్యాంకులో వేయగా యల్లయ్య ఖాతాలో డబ్బులు లేక పోవడంతో చెక్కు బౌన్స్ అయ్యింది. దీంతో బాధితుడు నాగేష్ కోర్టును ఆశ్రయించగా ఇరువైపుల వాదనలు విన్న మేజిస్ట్రేట్ తీర్పునిచ్చారు.

మజీద్ అభివృద్ధికి సహకరించండి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని 15 వ వార్డు హౌసింగ్ బోర్డ్ మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ షరీఫ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ రుణల్ రెడ్డి తో కలిసి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ తరఫున నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే బిఎల్ ఆర్ కు అందజేశారు.మజీద్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ ఎండి హఫీజ్ అన్సారి, మౌజన్ సయ్యద్ కరీం, మసీద్ కమిటీ సెక్రటరీ సయ్యద్ మక్సుద్ పాషా, కోశాధికారి ఎండి నసీర్, సభ్యులు నజీర్, బాజీబాబా, తదితరులు పాల్గొన్నారు.

- రహదారి సౌకర్యం ఉన్నా పట్టించుకోని సర్కార్
- తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలంటూ ప్రజలు వేడుకోలు
- ఉచిత ప్రయాణానికి నోచుకోని మహిళలు
- తమ సమస్య పరిష్కరించాలంటూ విన్నపం

పల్లె వెలుగుల జాడేది..!

నవతెలంగాణ -చండూరు

మారుతున్న కాలానికి అనుగుణంగా కంకర రోడ్లు కాస్త బీడి రహదారులుగా మారాయి. కానీ అందుకు తగ్గట్టుగా బస్ సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. రోడ్లు బాగా ఉన్న ప్రతి గ్రామానికి పల్లె వెలుగు బస్సు నడపాల్సి ఉన్న... వాటి జాడలే లేకపోవడంతో ఆటోలే దిక్కుమవుతున్నాయి. నేటికి చాలా గ్రామాలకు బస్సులు రాకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఆయా గ్రామాల మహిళలకు అందని ద్రాక్షగా మారింది. గత ప్రభుత్వ హయాంలో మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం ఆర్టీసీ అధికారులు చెప్పిన నేటికీఆ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించలేదు. పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి రాలేకఆర్థికగా నష్టపోతు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రజలు, విద్యార్థులుఆటోలలోప్రయాణించవలసిన పరిస్థితిఏర్పడింది. ఈ గ్రామాలకు బస్సు నడపాల్సిన అధికారులు ఎన్నోసార్లు అధికారులకు చెప్పినపట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం, తాస్కానీ గూడెం, శిర్దపల్లి,



బోడంగి పర్తి,, గొల్లగూడెం, మునుగోడు ఈ గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం ఉన్న పల్లె వెలుగు బస్సు సౌకర్యం లేకప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పలు గ్రామాల మహిళలు, విద్యార్థులుఉచిత బస్సు సౌకర్యానికి మూసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామానికి ఎంతోమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే ఆటోలలో బిక్కుమ బిక్కుమంటూ ప్రయాణిస్తుంటారు. ఎన్నో సంవత్సరాల నుండి బోడంగి పర్తి గ్రామానికిబస్సు సౌకర్యం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే,మా సమస్యలు పరిష్కారం అవుతాయనిఈ ప్రాంత ప్రజలుకాంగ్రెస్ పార్టీకి ఓటేసీ గెలిపించామంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఆయా గ్రామాల బస్సు సౌకర్య ఇబ్బందులు గుర్తించి వెంటనే అమలు చేయాలనిప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించిఈ సమస్యపై మునుగోడు ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిఈ సమస్యను పరిష్కరించాలనివిద్యార్థులు, ప్రజలుప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. చండూరు నుండి మునుగోడు కు బస్సు ఏర్పాటు చేయాలి.

ఐరిగి ముత్తమ్మ (తాస్కాని గూడెం స్థానికురాలు)



మా గ్రామం నుండి చండూరుకు,మునుగోడు కు వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేదు , పని నిమిత్తం ఆటోలోనే వెళ్లాల్సి ఉంది. ఫ్రీ బస్సును మేము వినియోగించుకోలేకపోతున్నాం . అధికారులు స్పందించి మాకు బస్సు ఏర్పాటు చేయాలి.

విలేజ్ ఆర్గానిక్ హొటల్‌ను ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని హైదరాబాద్ ఎన్ హెచ్ రోడ్డు పక్కన విలేజ్ ఆర్గానిక్ హొటల్‌ను రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , స్థానిక నాయకులు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సర్పంచ్ మర్రి జలందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కందిమల్ల శశి బాల్ రెడ్డి ,మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, వెలిమినేడు సర్పంచ్ దేశపోయిన మల్లమ్మ పాపయ్య, సింగిల్విండో చైర్మన్ ఏనుగు రఘు మా రెడ్డి, అంతటి వెంకటేశం, నర్రా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





20న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు పౌర సన్మానం

నవ తెలంగాణ-భువనగిరి రూరల్

ఈనెల 20న జిల్లా కేంద్రంలోని స్థానిక లింగ బసవ గార్డెన్స్ రాయిగిరి లో కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేబీర్ల ఐలయ్య కు ఘనంగా పౌర సన్మానం చేయనున్నామని కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య కురుమ, కార్యవర్గ సభ్యులు సోమ రమేష్ తెలిపారు. స్థానిక పాత వివేర హోటల్లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో వారుమాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కురుమలు ఆశించిన రాజకీయ చైతన్య దీపం బీర్ల ఐలయ్య కురుమ ద్వారా సాధించుకున్నామని తెలిపారు. అనంతరం సన్మానసభ కరపత్రాలను విడుదల చేశారు. జరిగే పౌర సన్మానానికి కురుమజాతి పౌర సన్మానం కి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎగే మల్లేశం , రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, జిల్లా రాష్ట్రస్థాయి చైర్మన్లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గవ్వల రామస్వామి, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూకంటి రవీందర్, జిల్లా కార్యదర్శి బండి వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి బండ రామ్ నరసయ్య, జాన సత్యనారాయణ, వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు మోటే సత్యనారాయణ, కేడి మహేందర్, దేవర శ్రీశైలం, రేగు చంద్రయ్య , రావుల జంగయ్య పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు సాగాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మహిళలు అన్ని రంగాల్లో చైతన్యంతో ముందుకు సాగాలని చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ పబ్బు నారాయణ, ట్రస్ట్ సభ్యులు మద్దెల రాజయ్య అన్నారు. మండల పరిధిలోని గోకారం గ్రామంలో చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించి పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలను వంట ఇంటికే పరిమితం చేస్తూ వివక్ష చూపుతున్నారని, పురుషుడితో సమానమైన విలువ ఇవ్వడం లేదని, సమాజంలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. మహిళలలో దాగి ఉన్న సృజనత్మాకతను,కళ నైపుణ్యం వెలికి తీయడం కోసం ఇలాంటి పోటీలు ఉపయోగ పడతాయన్నారు. ఈ పోటీలో సుమారు ఐదు వందల మంది పాల్గొని వారి ప్రతిభను కనబరిచారన్నారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ తుర్కపల్లి మాధవి సురేందర్,ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చెర్క ఉమేష్, వైస్ చైర్మన్ చెర్క వెంకటేష్, కోశాధికారి కవిడే సురేష్, కార్యదర్శి దేశపాక బాబు, పబ్బు యాదగిరి, నారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని పహిల్వాన్ పురం కు చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది వట్టిపెల్లి నర్సింహా(మున్ని) అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆ గ్రామ సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి సౌజన్యంతో బుధవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డుకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బండారు వీరయ్య దశదిన కార్యక్రమానికి బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

తక్షణమే రోడ్ల నిర్మాణ పనులు ఆపాలి

- చీఫ్ సెక్రటరీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు జారీ

నవతెలంగాణ-నల్గొండ టౌన్



హైదరాబాద్ ఖాజాగూడా పెద్దచెరువు ప్రభుత్వ భూముల్లో కొండలను తవ్వి విల్లాలకు రోడ్లు నిర్మిస్తున్న ఘటనపై రాష్ట్ర రోడ్లు భవనములు సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీరియస్ అయ్యారు.తక్షణమే రోడ్ల నిర్మాణం పనులు ఆపించాలని, బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు మంత్రి ఆదేశించారు. ఒక పత్రికలో వచ్చిన కథనం ఆధారంగా ఆర్అండ్ బీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సాయంత్రంలోగా నిర్మాణాలు ఆపి ప్రభుత్వ స్థలం బోర్డు, చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయాలని భూపరిపాలన ప్రధాన కమీషనర్ కార్యదర్శి నవీన్ మిట్టల్ కు ఫోన్ లో ఆదేశాలు జారీ చేశారు.గత కీలక మంత్రి బామ్మర్ది ప్రభుత్వ భూమిని పట్టపగలు కబ్జా చేశారని పేర్కొన్నారు. పదేళ్లుగా గత ప్రభుత్వంలో లక్షల కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతమాయ్యాయని మండిపడ్డారు.త్వరలోనే ధరణి పేరుతో కబ్జా చేసి దోచుకున్న వారి వివరాలు బయట పెడుతామని తెలిపారు. భూములు కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోపే రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాకు గురైన భూములు కాపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడుతామని భూ కబ్జా దారులు గజం భూమి ఆక్రమించినా ఊరుకునేది లేదని హెచ్చరించారు.120 మాసాలు అధికారంలో ఉండి నెల రోజులకే కొంపమునిగినట్టు కేటీఆర్ మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. యాదాద్రి జిల్లాలో 400 ఎకరాలు కాందీశీకుల భూమి, వెయ్యి కోట్ల విలువైన భూమిని గత మంత్రి, ఎమ్మెల్యేల నుండి కబ్జా కాకుండా అడ్డుకున్నానని అన్నారు. భూ కబ్జాలు, ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల దోచుకున్నారని పేర్కొన్నారు. రెండు మూడు నెలల్లో భూ కబ్జాలు చేసిన వారిని జైలుకు పంపిస్తామన్నారు.

ప్రిన్సిపల్‌పై చర్యలేవి ? : ఎస్ఎఫ్ఐ



- రెండు నెలలు గడుస్తున్నా పట్టింపు శూన్యం
- ప్రిన్సిపాల్‌ను తక్షణమే విదుల నుండి తొలగించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా హాలియా మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్నా మహిళ అధ్యాపకురాలి పై లైంగిక వేధింపులకు గురిచేసిన కళాశాల ప్రిన్సిపాల్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ లు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యాబుద్దులు నేర్పించాల్సిన కళాశాల ప్రిన్సిపల్ అదే కళాశాలలో పనిచేస్తున్న ఓ మహిళా అధ్యాపకురాలి పై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినా, ఇంటర్ బోర్డు కార్యదర్శికి ఫిర్యాదు చేసిన ప్రిన్సిపల్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, రెండు నెలలు గడుస్తున్నా విషయంపై పట్టింపు లేకపోవడం దేనికి నిదర్శనమో చెప్పాలని ప్రశ్నించారు. ప్రిన్సిపల్ డబ్బులతో అధికారులను మేనేజ్ చేస్తూడని, అంతేకాకుండా ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో మహిళ అధ్యాపకురాలికి అండగా నిలిచిన విద్యార్థుల ఫోటోలు తన వద్ద ఉన్నాయని, ఇంటర్ పరీక్షల్లో ఎలా పాస్ అవుతారో చూస్తా అంటూ విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా ఇంటర్ బోర్డు కార్యదర్శి విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుని, విద్యార్థులు పరీక్షలను సజావుగా రాసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థుల భవిష్యత్తుకు 'నవోదయం'

- సీటు సాధిస్తే ఏడు సంవత్సరాల పాటు ఉచిత విద్యాబోధన
- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ.. ఉత్తమ విద్యా బోధన

నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ ఉత్తమ విద్యా బోధనా అందిస్తుంది నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపు లోని జవహర్ నవోదయ విద్యాలయం.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందించేందుకు 1986లో దీనిని స్థాపించారు. 2024-2025 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి 4638 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 25 సెంటర్లు ఏర్పాటు చేశారు. అందులో నల్గొండ జిల్లాలో 12 సెంటర్లలో 2254 మంది, సూర్యాపేట జిల్లాలో 8 సెంటర్లలో 1564, యదాద్రి భువనగిరి జిల్లా లో 05 సెంటర్ల లో 805 మంది మొత్తం 4638మంది అందులో బాలురు 2672, బాలికలు 1950 మంది, ట్రాన్స్ జెండర్లు 01 పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్నారు. వీరికి జనవరి 20వ తేదీన పరీక్ష నిర్వహించనున్నారు. ఇందు కోసం ఉమ్మడి నల్గొండ జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇందులో నాగార్జున సాగర్ నియోజకవర్గం లో పెద్దవూర జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 240 మంది, అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 221 మంది విద్యార్థులు జవహర్ నవోదయ పరీక్షలు నిర్వహించ నున్నారు. నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో సీటు సాధిస్తే ఏడు సంవత్సరాల పాటు ఉచిత విద్య అందుతుంది. చలకుర్తి జవహర్ నవోదయ విద్యాల యంలో 80 సీట్లు అందుబాటులో ఉన్నాయి. బాలికలకు 30 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, దివ్యాంగులకు 3 శాతం సీట్లు కేటాయిస్తున్నారు. మొత్తం 80 సీట్లలో 75 శాతం అంటే 60 సీట్లను గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు, 20 సీట్లు పట్టణ ప్రాంతాల విద్యార్థులకు కేటాయిస్తారు.

అత్యుత్తమ విద్యా ప్రమాణాలు..



నవోదయ విద్యాలయంలో సీబీఎస్ఈ కూడిన అత్యుత్తమ విద్యా బోధన అందిస్తారు. నిపుణులైన అధ్యాపకులు బోధిస్తారు. సువిశాల ప్రాంగణం, ఆహ్లాదకర వాతావరణం, అధునాత కంప్యూటర్ ల్యాబ్, పోషక విలువలతో కూడిన ఆహారం, మానసికోల్లాసానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, ఎన్‌సీసీ తదితర అంశాలు నవోదయ విద్యాలయ ప్రత్యేకతలు. సీబీఎస్ఈ పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ నవోదయాలు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి.

పరీక్ష విధానం ఇదీ..

నవోదయ ప్రవేశ పరీక్ష 100 మార్కులకు 80 ప్రశ్నలు ఉంటాయి. సమయం రెండు గంటలు. దివ్యాంగులకు అదనంగా 40 నిమిషాలు సమయం ఇస్తారు. మేధాశక్తిని పరీక్షిచేందుకు 50 మార్కులకు 40 ప్రశ్నలు, గణితంలో ప్రతిభను తెలుసుకునేందుకు 25 మార్కులకు 20 ప్రశ్నలు, భాషా పరిజ్ఞానాన్ని పరీక్షించేందుకు 25 మార్కులకు 20 ప్రశ్నలు ఇస్తారు.



అత్యుత్తమ ప్రమాణాలు: నాగభూషణం (ప్రిన్సిపాల్, చలకుర్తి నవోదయ పాఠశాల)

విద్యాలయంలో అత్యుత్తమ విద్యాప్రమాణాలు ఉన్నాయి. విద్యార్థుల సర్వోతోముఖాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. విద్యాలయంలో కేరీర్ గైడెన్స్ సెల్ ఏర్పాటు చేశాం. న్యూట్రీషియన్ ఆధ్వర్యంలో పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నాం. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు చాలామంది ఉన్నత స్థాయిలో ఉన్నారు.

ఎంపీఎల్ కంపెనీ విస్తరణ పనులు నిలిపివేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామపంచాయతీ పరిధిలో గల ఎంపీఎల్ కంపెనీ విస్తరణ పనులు నిలిపివేయాలంటూ స్థానికులు బుధవారం నలగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి వినతి పత్రం సమర్పించారు. గాలి పొల్యూషన్ ఏ క్యూ వన్ 300 నుండి 400 మధ్యలో ఉండటం వల్ల ఈ ప్రాంతంలో ప్రజలు, జంతువులు, పక్షులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయని పీఎం రేంజ్ 2.5 నుంచి 90 మధ్యలో ఉండటం వల్ల దుమ్ము, దూళి కణాలు ఊపిరితిత్తులకు పోయి శ్వాసకోశ వ్యాధులు గురవుతున్నారని మూత్రపిండాల సమస్య వస్తుందని పేర్కొన్నారు. కంపెనీ చుట్టూ ఉన్న 15 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నందువల్ల ఈ కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బైకానీ నాగరాజ్, నెల్లికంటి నరసింహారెడ్డి, ఏర్పుల శ్రీశైలం, దుర్గం లింగస్వామి, తాటికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

'ఎంపీఎల్ విస్తరణ ప్రజాభిప్రాయాన్ని అడ్డుకుంటాం'

జనావాసాలకు సమీపంలో ఉన్న ఎంపీఎల్ ఉక్కు పరిశ్రమ విస్తరణకు పర్యావరణ అనుమతులు కోరుతూ 19వ తేదీన శుక్రవారం ఉదయం11.00 గంటలకు జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణను గ్రామ ప్రజలు ఐక్యంగా ఉండి అడ్డుకుంటామని, ఇప్పటికే వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు గ్రామ ప్రజలకు మద్దతు తెలియ చేస్తున్నాయని టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం తెలిపారు.

నిరాశ్రయులైన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలో జనవరి 5న విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమై నిరాశ్రయులైన బొల్లం లింగయ్య కుటుంబాన్ని బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన లింగయ్యకు ప్రభుత్వ ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్‌ను కలిసిన మెగారెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేదిరే మెగా రెడ్డి బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్‌ను హైదరాబాదులోని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సన్మానించి పుష్పగుచ్ఛమును అందజేశారు. ఈ సందర్భంగా మెగా రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలను విస్మరించి నియంత పాలనను కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం అంతం చేసేందుకు కాంగ్రెస్ లో కష్టపడిన ప్రతి ఒక్కరికి అరుదైన గౌరవం దక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు . ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

జయశంకర్ విగ్రహాన్ని కూల్చిన వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

హైద్రాబాద్ లోని శేర్ లింగంపల్లిలో ప్రో. జయశంకర్ విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగాశిక్షించాలని బీసీ జేఏసి అధ్వర్యంలో బుదవారం మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసి నాయకులు కోల సైదులు, మహేష్ గౌడ్, దాసరాజు జయరాజు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు దశ దిశ చూపిన తెలంగాణ మేధావి జయశంకర్ విగ్రహం కూల్చడం దురదృష్టకరమన్నారు.తెలంగాణ ఏర్పాటులో జయశంకర్ సార్ పాత్ర ఎనలేనిదన్నారు.ఆయన సూచించిన విధంగా తెలంగాణ ఏర్పాటు అయిందని చెప్పారు. దుండగులను నాన్ బెలబుల్ కింద శిక్ష విధించాలని భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సుధాకర్, వేంకటేశ్వర్లు, ఈశ్వరాచారి, ఏడుకొండల్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్,మోసిన్ ఆలీ, మురళి, బంటు కవిత తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కుదాభక్షపల్లి గ్రామానికి చెందిన సిరగొని మారయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం సిపిఐ గ్రామ శాఖ మరియు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ అద్వర్యంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మ నిమిత్తం యాభై కేజీల బియ్యం అంద జేశారు. ఈ కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్, సిపిఐ నాయకులు రాపోతు ముత్తయ్య పొట్ట అశోక్, గోగు శేఖర్, సిరిపంగి శ్రీను, పొట్టగిరి, రాజు, మిశ్రా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జనవరి 18, 2024 | www.navatelangana.com

పెంపుడు శునకాలకు ఉచిత రేబిస్ వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

పశు సంరక్షణ పక్షోత్సవాలు. సందర్భంగా ప్రాంతీయ పశువైద్యశాల, నేరేడుచర్ల సెంటర్ నందు 35 పెంపుడు శునకాలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలువేశారు.ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డా. శ్రీనివాసరావు మాట్లాడారు.పెంపుడు శునకాల యజమానులు తప్పనిసరిగా వారి శునకాలకు రేబిస్వ్యాధి నివారణా టీకాలు తప్పక వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్యాశాల నేరేడుచర్ల, సహాయ సంచాలకులు డా. శంకర్‌రావు, వెటర్నరీ అసిస్టెంట్ రమ్య, ఆఫీస్ సబార్డినేట్ ఇస్మాయిల్,పెంపుడు శునకాల యజమానులు పాల్గొన్నారు.



బేతవోలు సొసైటీ చైర్మెన్‌గా భాష్యం సైదులు

నవతెలంగాణ-చిలుకూరు

కోర్టు ఆదేశాల మేరకు బేతవోలు సొసైటీ చైర్మెన్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.నాలుగేండ్లుగా సొసైటీలో ఎటువంటి అంతర్గత విషయాలకు తావులేకుండా సొసైటీని ముందుకు తీసుకెళ్తున్నానన్నారు.ఆచార్యులగూడెంలో రైతుల సౌకర్యార్థం కోసం నూతన గోదామును నిర్మించామన్నారు.రైతులకు ముందస్తుగా ఎరువులు అందించడంలో బేతవోల్ సొసైటీ ముందుకెళుతుందన్నారు.అభివృద్ధిని చూసి వారవ లేక సంఘంలో కొంతమంది తనపై పలు ఆరోపణలు చేస్తున్నారన్నారు ఎన్ని ఆరోపణలు వచ్చినా ఎటువంటి విషయాలకు తావు లేకుండా సంఘాన్ని ముందుకు తీసుకెళ్లిపోతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో పాషా తదితరులు పాల్గొన్నారు.



టార్గెట్ జగదీశ్‌రెడ్డినా..!

- మున్సిపల్ పీఠం దక్కించుకునేందుకు ఎత్తుగడలు
- ఏకమవుతున్న కాంగ్రెస్,బీజేపీ,బీఎస్పీ
- కౌన్సిలర్ల టచ్‌లో ఆర్డీఆర్,వీరేశం ?
- రసవత్తరంగా మారనున్న అవిశ్వాసం

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని టార్గెట్‌గా చేస్తూ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్‌ప్రతిపక్ష కౌన్సిలర్లతో ఎత్తుగడలు వేస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది.ఇందులో భాగంగానే మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, వైస్‌చైర్మెన్ కిషోర్‌లపై అవిశ్వాస తీర్మానం పెట్టి జగదీశ్‌రెడ్డికి చెక్ పెట్టేందుకు ఐక్యతారాగం వినిపిస్తున్నాయి.ఇప్పటికే బీఆర్ఎస్ నాయకుడు దిలీప్‌రెడ్డి తన భార్య 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చేయాలనే తలంపుతో కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మద్దతుతో బీఆర్ఎస్,బీఎస్పీలకు చెందిన కొందరు కౌన్సిలర్లను హైదరాబాద్‌లోని విల్లాకు తీసుకెళ్లిన విషయం తెల్సిందే.ఇంకా మద్దతు ఇస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కౌన్సిలర్లు మాత్రం సూర్యాపేటలోనే ఉన్నారు. ఇదిలావుండగా హైదరాబాద్‌లోని విల్లా శిబిరంలో ఉన్న కౌన్సిలర్లను మాజీమంత్రి దామోదర్‌రెడ్డి కలిసినట్టు తెల్సింది.అదేవిధంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేములవీరేశం వీరితో ఫోన్‌లో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. ఎలాగైనా సరే మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోని జగదీశ్‌రెడ్డిపై రాజకీయ రీవేంజ్ తీర్చుకోవాలనే 'కసితో' అధికార పార్టీ అగ్ర నేతలు పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది.ఇందులో భాగంగానే విల్లాలో ఉన్న కౌన్సిలర్లతో పాటు మద్దతు పలుకుతున్న మిగతా కౌన్సిలర్లను తీసుకొని మరో పదిరోజుల పాటు లాంగ్‌టూర్ వెళ్ళేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం.కాగా 32 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానంపై సంతకాలు పెట్టిన నేపథ్యంలో కలెక్టర్ వెంకట్రావు ఈనెల 27వ తేదీన మున్సిపల్ కార్యాలయంలో 11 గంటలకు చైర్పర్సన్, ఒంటి గంటకు వైస్ చైర్మన్లపై అవిశ్వాసం ఓటింగ్ నిర్వహించనున్నారు. 32 మందిలో ఒక్క కౌన్సిలర్ హాజరు కాకపోయినా అవిశ్వాసం వీగిపోయే అవకాశం ఉంది. ఒకవేళ అవిశ్వాసం సక్సెస్ అయితే మాత్రం అప్పుడు కొత్తగా చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్‌ల ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘానికి కలెక్టర్ సమాచారం ఇచ్చే అవకాశం ఉంది.ఇందుకుగాను 15 రోజుల గడువు ఉండనున్నది. మరి ఈ 15 రోజుల పాటు ఇన్‌చార్జి చైర్‌పర్సన్‌గా సీనియర్ కౌన్సిలర్‌ను నియమించే సర్వ అధికారాలు కలెక్టర్‌కు ఉండనున్నాయి. ఇన్‌చార్జి చైర్‌పర్సన్ నియామకంపై మున్సిపల్ చట్టం-2019 నిబంధనల ప్రకారం కలెక్టర్ నిర్ణయమే ఫైనల్ కానున్నది.ఆయన ఎవరిని సూచిస్తారో వారే ఇన్‌చార్జి చైర్‌పర్సన్ అయ్యే అవకాశం ఉంది. ఇదిలావుండగా అవిశ్వాసాన్ని ఎదుర్కొని చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్ స్థానాలను కోల్పోకుండా ఉండేందుకుగాను ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. ఇందుకుగాను ఆయన ప్రస్తుతం ఉన్న కౌన్సిలర్లను కాపాడుకుంటూ వ్యూహాత్మకంగా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే జగదీశ్‌రెడ్డి ఉరఫ్ లాయర్ కాబట్టి అవిశ్వాసా ఎపిసోడ్‌పై మున్ముందు ఎటువంటి ఎత్తుగడలు చోటు చేసుకుంటాయో వేచిచూడాలి.





నూతనకల్ పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా నాగం జయసుధ ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా మండలకేంద్రానికి చెందిన నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించినట్లు సీఈఓ సంపేట వెంకన్న తెలిపారు. గత చైర్మెన్ సస్పెండ్ కావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలను అప్పజెప్పారన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తన విధి నిర్వహణ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వేనేపల్లి దీపక్‌రావు మృతి బాధాకరం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ మాజీ శాసనసభ్యులు వెనేపల్లి చందర్‌రావు సోదరుడి కుమారుడు వేనేపల్లి దీపక్‌రావు మృతి బాధాకరమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి. పొంగులేటి. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని వేనేపల్లి. చందర్‌రావు నివాసంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దీపక్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మెన్ ముత్తవరపు. పాండురంగారావు, చింతకుంట్లలక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి. రామారావు, వేనేపల్లి.వెంకటయ్య, రామినేని. శ్రీనివాసరావు, వేనేపల్లి. సతీష్, గుండపునేని నాగేశ్వరరావు, అంబడికర్ర. శ్రీనివాసరావు, కందులకోటేశ్వరరావు, షాబుద్దీన్, గంధంయాదగిరి, కర్రిసుబ్బారావు, డేగ. శ్రీధర్,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -భువనగిరి రూరల్

2024 - 25 విద్యా సంవత్సరానికి గాను మైనార్టీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాల నందు ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు తీసుకొని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయనున్నట్లు, మైనారిటీ గురుకుల పాఠశాలల నందు 5 వ తరగతిలో కొత్త సీట్ల కోసం 6 వ , 7 వ , 8 వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి6వ తేదీ చివరి గడువు. మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం యందు కొత్త సీట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఫిబ్రవరి6వగా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఆన్ లైన్ http://tmreis.telangana.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని, ఫొటో, ఆధార్ కార్డు, వార్షిక ఆదాయం పత్రము, కులధ్రువీకరణ పత్రం ఆన్ లైన్ అడ్మిషన్ల కోసం మీ దగ్గరలోని మీ-సేవా నెట్ సెంటర్లు సంప్రదించాలని, ఇతర వివరాల కోసం మైనారిటీస్ సంక్షేమ శాఖా కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. పి యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, టి ఎమ్ ఆర్ ఎస్ భువనగిరి (బాలురు) ప్రిన్సిపల్ మొబైల్ నెంబర్ - 7331170858, టిఎంఆర్ఎస్ చౌటుప్పల్ (బాలురు) ప్రిన్సిపల్ మొబైల్ నెంబర్ - 7995057989, టిఎంఆర్ఎస్ ఆలేరు (బాలికలు) ప్రిన్సిపల్ మొబైల్ నెంబర్ - 7995057988 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



రోగులకు వైద్యసేవలు అందించేలా అన్ని సౌకర్యాలు

- భవన నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి
- లైబ్రరీ కోసం సొంత నిధులతో 40 కంప్యూటర్లు ఏర్పాటు
- నిరంతర విద్యుత్తుకు అదనపు ట్రాన్స్ ఫార్మర్లు
- తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ వైద్య కళాశాల లో రోగులకు వైద్య సేవలు అందించేలా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ బ్లాక్ భవనానికి భూమి పూజ చేసిన అనంతరం మెడికల్ కళాశాలలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం డెంట్,విద్యుత్ శాఖ అధికారులతో వైద్య కళాశాలలో సౌకర్యాలు, సమస్యలపై సమీక్షించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కళాశాల నూతన భవన నిర్మాణం పనులపై సమీక్షించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మెడికల్ కళాశాలకు కావలసిన వైద్య పరికరాలు,మౌలిక సదుపాయాలు ఫిబ్రవరి నెలాఖరు లోగా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. మెడికల్ కళాశాలలో ఈ లైబ్రరీ కోసం 40 కంప్యూటర్లు తన సొంత నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. డెల్ కంప్యూటర్స్ ఏర్పాటుకు నిధులు చెల్లించి వారంరోజుల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేయనున్నట్లు, అదే విధంగా సర్జరీ చేసిన తర్వాత స్టెరిలైజ్ చేసే ఆటో క్లేవ్,బ్లడ్ బ్యాంక్ అభివృద్ధి కి తన స్వంత నిధులు మంజూరు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.మెడికల్ కళాశాలకు ల్యాప్రో స్కోపిక్ మెషిన్, ఇతర సంబంధించిన సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్,టిఎస్, ఐడిసి, ఎండి. అర్వి.కర్ణన్ తో ఫోన్ లో మాట్లాడి అప్పటికప్పుడే సమస్యలు పరిష్కారంకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో వైద్య కళాశాలలో కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ నియోజక వర్గం లో కూడా కరెంటు సమస్య లేకుండా నిధులు మంజూరు చేయనునట్టు అందుకు కావాల్సిన పనులు ప్రారంభించాలని ఆదేశించారు.మెడికల్ కళాశాల లోతల్లిదండ్రులు లేని పేద విద్యార్థులను గుర్తించి తనకు వారి వివరాలు అందించాలని, అటువంటి వారికి తాను ఆర్థిక సాయం అందిస్తానని మంత్రి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా లచ్చు, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



చట్టసభల్లో బీసీలకు వాటా సాధనే లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బీసీలకు చట్టసభల్లో వాటా ప్రధాన లక్ష్యంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లు దేశంలో సింహం భాగం ఉన్నారన్నారు.దేశంలో 60 శాతం ఉన్న బీసీ లకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని చట్టసభల్లో బీసీ ల రిజర్వేషన్లు సాధించే దిశగా,త్వరలో బీసీల మహా పాదయాత్ర చేపడతామని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పోరాటాలకు రూపకల్పన చేస్తుందన్నారు.విద్య, ఉద్యోగ,ఆర్థిక రంగాల్లో బీసీలు వెనుకబడి ఉన్నారని, బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు. ఇటీవల నూతనంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన మట్టిపల్లి మల్లేష్ యాదవ్ ను మేకపోతుల నరేందర్ గౌడ్,మట్ట రాజుయాదవ్‌లు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మట్టా రాజు యాదవ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గిరగాని బిక్షపతి గౌడ్,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మట్టిపల్లి మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



పెంపుడుజంతువులకు టీకాలు తప్పనిసరి

- తుంగతుర్తి ప్రాంతీయ పశు వైద్యాధికారి రవిప్రసాద్‌గౌడ్

నవతెలంగాణ-తుంగతుర్తి

భూగోళంపై ఉన్న జీవరాశులు, వృక్ష సంపాదన ప్రేమతో కాపాడితే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని తుంగతుర్తి పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి. రవిప్రసాద్ అన్నారు.జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా బుధవారం తుంగతుర్తి మండల పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమ పక్షోత్సవాల కార్యక్రమాన్ని తుంగతుర్తి పశు వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా డాక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతిలో జంతు జలాలను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందన్నారు.రైతులకు, పాడి రైతులకు, జంతు ప్రేమికులకు, కుక్కలు పెంచే యజమానులకు, గొర్రె మేకల పెంపకం దారులకు , పాడి రైతులకు, జంతుల సంక్షేమస్త్ర కోసం తీసుకోవలసిన చర్యల గురించి తెలియజేస్తూ..మూగజీవాల పోషణ వాటి సంరక్షణ గురించి తదితరాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య శాస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్, డాక్టర్ మమత, పశు వైద్య సహాయకురాలు సుష్మ, ఆఫీసు సబార్డినేటర్ బుచ్చిబాబు, రైతులు పశు పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

దర్శకుడు త్రివిక్రమ్‌పై నాన్ బైయిబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇటీవల విడుదలైన గుంటూరు కారం సినిమాలో విలన్‌లకు.. ప్రపంచ స్థాయి కమ్యూనిస్టు నాయకులైన మార్క్స్, లెనిన్ పేరు పెట్టిన ఆ సినిమా రచయిత దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నేరేడుచర్లలో విలేకర్లతో మాట్లాడుతూ మార్క్స్. మహాశయుడు దాసు క్యాపిటల్ అనే గ్రంథాన్ని రచించి ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా నూతన సమాజం నిర్మించాలని అనేక సూచనలు చేశాడని, అలాగే రష్యాలో లెనిన్ కూడా మార్క్సిజంను అన్వయించుకుని రష్యాలో విప్లవం తెచ్చారని అలాంటి మేధావుల పేర్లు విలన్లకు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.నిజానికి ఆ సినిమాలో విలన్ల పేర్లు ఒకడి పేరు మహేష్ అని, మరొకడి పేరు త్రివిక్రమ్ శ్రీనివాస్ అని పెడితే బాగుండేదని ఆయన ఎద్దేవా చేశారు.





తొండ గ్రామ గౌరవాన్ని కాపాడుకునే భాద్యత నాదే

నవతెలంగాణ-తిరుమలగిరి

తనను మెజార్టీతో గెలిపించిన తొండ గ్రామ గౌరవాన్ని కాపాడుకునే బాధ్యత నాదే అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేలు అన్నారు.బుధవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందులసామేలు గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు కార్యకర్త అహర్నిశలు కష్టపడి మెజార్టీతో గెలిపించిన తొండ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా తొండ గ్రామంతో తనకు చాలా అనుబంధం ఉందన్నారు. గ్రామ ప్రజలు పార్టీ నిర్మాణమే వారి ధ్యేయమని, ప్రాణమని అందరు కలిసికట్టుగా ప్రయాణం చేసి వారి విజయానికి నాంది పలికారన్నారు. తెలంగాణ వస్తే బడుగు బలహీన వర్గాలు బాగుపడతాయని సోనియమ్మ తెలంగాణ ఇస్తే ఈరోజు ఇసుక మాఫియా, భూకబ్జాలు దోపిడి దొరల రాజ్యం అయిందని, మళ్లీ సోనియమ్మ ఆలోచించి ఆరు గ్యారెంటీ పథకాలను ఏర్పాటు చేశారన్నారు.దీనిలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తూ సంతోషిస్తున్నారన్నారు. అదేవిధంగా 10 లక్షలు ఆరోగ్యశ్రీ బీమా పథకాన్ని అమలు చేశారన్నారు.త్వరలోనే సీఎం కేసీఆర్ ఆదేశాలతో మిగిలిన గ్యారెంటీ పథకాలు అమలు అవుతాయన్నారు. తొండ గ్రామం తో విడదీయరాని బంధం ఉందని గ్రామంలో ఎటువంటి కష్టాలు వచ్చినా నాయకుల, కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, గ్రామ సర్పంచ్ శాతవాహనరావు, అధ్యక్షులు నాగరాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.